TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 35 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.29.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## ఒకరు స్వాతిముత్యం.. మరొకరు ఆణిముత్యం



గోదావరిఖని :అమృత్ తెలంగాణ: నిపుణులు, ఇంజినీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్ధరణ, మరమ్మతు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం గురువారం పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా గోలివాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి స్థానిక ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ స్వాగతం పలికారు. అనంతరం అంతర్గాంలోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌రాజ్ ఠాకూర్‌తో కలిసి సీఎం పరిశీలించారు.

ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద వివరాలను తెలుసుకున్నారు. గోదావరి జలాలను ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రాణవాయువు లాంటిదన్నారు. కూలిపోయిన ప్రాజెక్టుకు నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టి ఎల్లంపల్లి దశాబ్ధాలుగా నిలబడిందని చెప్పారు. ”అతి తెలివి తేటలతో మామ, అల్లుడు.. ఒకరు స్వాతిముత్యం.. మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలను ఒకే రకమైన సాంకేతిక వైఫల్యాలతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి. అక్కడ నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. మూడు బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం 80వేల పుస్తకాలు చదవలేదు. 80వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం.. ఏం చేద్దాం..” అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటినిల్వ పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. వారివెంట ఇరిగేషన్ సీఈ సుధాకర్‌రెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్‌గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీఓ గంగయ్య తదితరులు ఉన్నారు.

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా ధర్మపురి గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్లు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. వాగులు, వంకలు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే అవాస్తవ పోస్టులను నమ్మొద్దని, అధికారిక ప్రకటనలనే నమ్మాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శాశ్వత ప్రాతిపదికన హైలెవల్ బ్రిడ్జిలు




మెదక్ :అమృత్ తెలంగాణ: భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లాలోని హవేళీఘన్‌పూర్ మండలంలో జరిగిన వరద నష్టాన్ని గురువారం సాయంత్రం ఆయన ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హెలిప్యాడ్ ల్యాండ్ అయిన తర్వాత కలెక్టరేట్‌కు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు, ఎమ్మెల్యేలతో వరదలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పంట నష్టం, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి యుద్ధప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వరద నష్టాల అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవల్ బ్రిడ్జిలు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో వర్షాలు, వరదల వల్ల వాటిల్లిన నష్టానికి సంబంధించిన ఫొటోలతో కూడిన ఎగ్జిబిషన్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. ఏరియల్ వ్యూ ద్వారా వరదల్ని పరిశీలించిన సీఎం.. ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా నష్టాన్ని స్వయంగా చూశారు. జిల్లాల్లో యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్‌ప్లే చేస్తున్నామని రైతులకు రాబోయే పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని, నానో యూరియాపై రైతులకు అవగహన కల్పించాలని అన్నారు. సీఎం పర్యటనలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతారావు, కలెక్టర రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు.

## వణికిన ఉత్తర తెలంగాణ

నీట మునిగిన తండాలు

భారీ వర్షాలు..వరదలు

చెరువుల్ని తలపించిన కాలనీలు

స్తంభించిన జనజీవనం

పదిమంది మరణించినట్టు డీజీపీ ప్రకటన

సీఎం ఏరియల్ సర్వే

అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం

సహాయచర్యల్లో ఎయిర్‌ఫోర్స్, ఎన్‌డీఆర్ఎఫ్ బలగాలు

మరో మూడ్రోజులు అతిభారీ వర్షాలే : ఐఎండీ హెచ్చరిక




హైదరాబాద్:- : అమృత్ తెలంగాణ: భారీ వర్షాలు, వరదలతో ఉత్తర తెలంగాణ వణికిపోయింది. రోడ్లు, కాలనీలు, ఇండ్లు, చెరువులు, కుంటలు, కాల్వలు అనే తేడా లేకుండా అన్నీ జలమయం అయ్యాయి. గతంలో ఎన్నడూ ఈ తరహా జలవిపత్తును చూడలేదని స్థానికులు ఆందోళనలు వ్యక్తం చేశారు. గతంలో లోతట్టు ప్రాంతాలే ముంపునకు గురయ్యేవి. ఇప్పుడు లోతట్టు, మెరక ప్రాంతాలనే తేడా లేకుండా అన్నీ నీటమునిగాయి. వరద భీభత్సానికి స్థానిక అధికార యంత్రాంగం చేష్టలుడిగిపోయింది. ఏం చేయాలో పాలుపోని పరిస్థితి. ప్రాణనష్టాన్ని నివారించాలనే ఏకైక లక్ష్యంతో అధికారులు పనిచేశారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది సహాయ చర్యలకు ఆటంకాలు ఏర్పడటంతో, ప్రభుత్వం దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అధికారుల్ని సంప్రదించింది. దీనితో ఎయిర్‌ఫోర్స్ అధికారులు ఏరియల్ సర్వే చేసి, ప్రమాదంలో ఉన్న అనేకమందిని హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పీసీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలో అధికారులతో సమీక్ష నిర్వహించాలని సీఎం భావించారు. కానీ ఆయన హెలికాప్టర్ దిగేందుకు అనువైన ఖాళీస్థలం లేకపోవడంతో, తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశారు. ఆ స్థాయిలో వర్షాలు, వరదలు ఉత్తర తెలంగాణను ముంచెత్తాయి. పంటలు నీట మునిగాయి. వందలాది మూగజీవాలు వరదల్లో కొట్టుకుపోయాయి. వరద ప్రాంతాలన్నీ హృదయవిదారక దృశ్యాలతో చలింపచేస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలతో పదిమంది మరణించారని డీజీపీ జితేందర్ ప్రకటించారు. వచ్చే మూడ్రోజులు కూడా ఇదే తరహా భారీ వర్షాలు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయండి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:కాంట్రాక్ట్ పేరుతో ఏండ్ల తరబడి సేవలు చేయించుకుని, ఇప్పుడు ఉద్యోగ నియామకాలకు అర్హత సాధిస్తే అందులో 15 శాతం అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం చెప్పడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కాంట్రాక్ట్ సర్వీసు ఇస్తున్న వాళ్లను క్రమబద్ధీకరించకుండా తిరిగి నియామకాలు చేస్తామంటే కుదరదని స్పష్టం చేసింది. కాంట్రాక్ట్ సేవలందించిన వాళ్లను ఉద్యోగ నియామకాల్లో పాల్గొనాలని చెప్పడం సరికాదని వెల్లడించింది. రెగ్యులర్ నియామక ప్రక్రియలో ఎంపిక అయ్యాక ఉద్యోగ నియామకాలపై నిషేధం ఉందని చెప్పి వాళ్ల సర్వీసులను ఇప్పుడు వాడుకోమంటే ఎలాగని ప్రశ్నించింది. నియామకాలపై నిషేధం తొలగించాక వాళ్ల సేవలను విస్మరించి కొత్త నియామకాలు చేపట్టడానికి వీల్లేదని తీర్పు చెప్పింది. కాంట్రాక్ట్ పద్ధతిలో 6-15 ఏండ్లుగా పనిచేస్తున్న తమ సర్వీసును క్రమబద్ధీకరించకుండా 2013లో నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ అప్పట్లో దాదాపు 200 పిటిషన్‌లు వేశారు. వీటిని పరిగణలోకి తీసుకున్న హైకోర్టు నియామకాలపై మధ్యంతర స్టే ఇచ్చింది. దీంతో వారంతా కాంట్రాక్ట్ పద్ధతిలోనే ఉద్యోగాలు చేస్తున్నారు. వాళ్ల సర్వీసును క్రమబద్ధీకరించేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ మెదక్ జిల్లా సదాశివపేటకు చెందిన మీరాభారు ఇతరులు వేసిన పిటిషన్లను జస్టిస్ నగేశ్ భీమపాక విచారించి పైవిధంగా తీర్పు చెప్పారు.

ఉద్యోగాలకు అర్హులు

'వాళ్ల కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్నారు. ఉద్యోగాలకు అర్హులు. గతంలో రెగ్యులర్ పోస్టులకే ఎంపికయ్యారు. అయితే, అప్పుడు ఉద్యోగ నియామాకాలపై బ్యాన్ ఉండటంతో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ నిషేధం ఉన్న నేపథ్యంలో వారు కాంట్రాక్ట్ పద్ధతిలో చేస్తున్నారని చెప్పి ఇప్పుడు వాళ్లను అలాగే కొనసాగించేందుకు వీల్లేదు. తాజాగా నోటిఫికేషన్ జారీచేసి వాళ్లకు 15 శాతం వెయిటేజీ మార్కులు ఇస్తామంటే కుదరదు. నియామకాలపై నిషేధం ఎత్తివేసినపుడు కాంట్రాక్ట్ కింద పనిచేస్తున్నవారికి ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. అందుకు విరుద్ధంగా వారిని పరీక్షలు రాసి ఎంపిక ప్రక్రియలో పాల్గొనాలనడం చెల్లదు. ఇది చట్టవిరుద్ధమే. 2013లో పిటిషన్ దాఖలు చేశారు. అప్పటి నుంచి పనిచేస్తున్నా ఇంకా కాంట్రాక్ట్ విధానంలోనే కొనసాగించడం చట్ట వ్యతిరేకం. ఈ మేరకు పలు సుప్రీం కోర్టు తీర్పులు ఉన్నాయి' అని హైకోర్టు తీర్పు చెప్పింది.

అంగన్‌వాడీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజీపై ఆక్షేపణ

సూపర్‌వైజర్‌గ్రేడ్-2 పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో అంగన్‌వాడీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు 15 శాతం వెయిటేజ్ మార్కులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను హైకోర్టు తప్పుపట్టింది. గతంలో వారంతా రెగ్యులర్ పోస్టులకే ఎంపికయ్యారని, అయితే, అప్పుడు ఉద్యోగ నియామాకాలపై నిషేధం ఉండటంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేసింది.

వరద సాయం వివరాలివ్వండి :ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా గత కొన్ని రోజులుగా వర్షాలు వరదలుగా మారడంతో బాధితులకు ప్రభుత్వం అందజేసిన సహాయక చర్యలపై నివేదిక అందజేయాలని హైకోర్టు రాష్ట్రానికి ఆదేశాలు జారీ చేసింది. విపత్తుల నిర్వహణ చట్టం కింద గతంలో ఇదే అంశంపై జారీ చేసిన మార్గదర్శకాలను ఏ మేరకు అమలు చేశారో చెప్పాలంది. ఇందుకు సంబంధించి గురువారం ఆదేశాలు జారీ చేసింది. వరదలపై గతంలో దాఖలైన పిల్‌ను చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన బెంచ్ విచారించింది. పిటిషనర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా కామారెడ్డి, మెదక్, రాజన్నసిరిసిల్ల, నిర్మల్, నిజామాబాద్‌తో సహా 10 జిల్లాల్లో వరద ప్రభావం ఉందన్నారు. దారుణపరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ వరద సహాయక చర్యలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. షెల్టర్లు, ఆహారం, నీరు అందిస్తోందని, వైద్యసేవలు కూడా అందుబాటులో ఉన్నట్టు వివరించారు. తగిన చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలన్న పిటిషనర్ న్యాయవాది అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిన చర్యలు తెలుసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని, కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను సెప్టెంబరు 17కు వాయిదా వేసింది.

## స్తంభించిన జనజీవనం




కరీంనగర్ : అమృత్ తెలంగాణ: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు జనజీవనాన్ని పూర్తిగా స్తంభింపజేశాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండగా, ప్రధాన ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. వరద బీభత్సం నేపథ్యంలో ప్రభుత్వం, అధికారులు అప్రమత్తమయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నర్మాల ప్రాజెక్టు వద్ద వరదలో చిక్కుకున్న ఏడుగురు పశువుల కాపర్లను ఎన్డీఆర్ఎఫ్ బృందం, జిల్లా యంత్రాంగం సమన్వయంతో రక్షించాయి. ఈ క్లిష్ట పరిస్థితిని సమీక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద పర్యటించారు. ఇతర నేతలు తమ ప్రాంతాల్లో కలియతిగిరారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. మరో మూడ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇదే సమయంలో సోషల్ మీడియాలో వైరల్ అయిన పలు ఘటనలు అవాస్తవాలంటూ అధికారులు స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నర్మాల ప్రాజెక్టు వద్ద ఎగువ మానేరు వరదలో చిక్కుకున్న ఏడుగురు పశువుల కాపర్లను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం, ఎన్డీఆర్ఎఫ్ బృందం అసాధారణ కృషి చేశాయి. బుధవారం సాయంత్రం వరదలో చిక్కుకున్న వీరికి రాత్రి డ్రోన్‌ల ద్వారా ఆహారాన్ని అందించారు. గురువారం ఉదయం హకీంపేట నుంచి రప్పించిన హెలికాప్టర్‌ల సహాయంతో వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఆపరేషన్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేంద్ర మంత్రి బండి సంజరు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, స్థానిక నాయకులు దగ్గరుండి పర్యవేక్షించారు. సమర్థవంతమైన సహాయక చర్యలు చేపట్టిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతేను కేంద్ర మంత్రి అభినందించారు.

జలకళతో ప్రాజెక్టులు.. రికార్డు స్థాయిలో వరద

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రాజెక్టులు నిండుకుండల్లా మారాయి. ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుంచి వస్తున్న వరదతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పొంగిపొర్లుతోంది. ఈ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో 8 లక్షల క్యూసెక్కులకు పైగా ఇన్‌ఫ్లో వస్తుండగా, అదే స్థాయిలో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మధ్య మానేరు, దిగువ మానేరు, ఎగువ మానేరు ప్రాజెక్టులు కూడా పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయి. గేట్లు ఎత్తి వరదను క్రమబద్ధీకరిస్తున్నారు. ముఖ్యంగా ఎగువ మానేరు ప్రాజెక్టు ఇప్పటికే నిండి అలుగు పారుతోంది.

## గవర్నరు న్యాయమూర్తి కాదు

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: గవర్నర్ న్యాయమూర్తి మాదిరిగా వ్యవహరించలేరని, బిల్లును సమీక్షించలేరని, బిల్లులేవైనా రాజ్యాంగ నిబంధనలను అతిక్రమిస్తున్నాయా లేదా కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా వున్నాయా అని చూసేందుకు న్యాయస్థానాలు వున్నాయని తమిళనాడు ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వి గురువారం సుప్రీంకోర్టులో వాదించారు. బిల్లులకు ఆమోదం తెలిపే విషయమై గవర్నర్, రాష్ట్రపతికి కాల పరిమితి విధించవచ్చా అంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రస్తావనపై కొనసాగుతున్న విచారణలో భాగంగా ఆయన తమిళనాడు వాదనలు వినిపించారు. బిల్లుకు ఆమోదం తెలియచేయకుండా తన వద్దనే అట్టిపెట్టుకోవడం, అసెంబ్లీకి తిప్పి పంపించడమనేది పరస్పరం ముడిపడిన అంశాలని ఆయన పేర్కొన్నారు.

## రాజ్యాంగమే నా సందేశం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: 'నేను 52 ఏండ్లుగా రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి పోరాడుతున్నాను. రాజ్యాంగమే నా సందేశం. నా గురించి నేను చెప్పుకోవడానికి ఇంకేమీ లేదు' అని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ ప్రతిని పట్టుకుని అన్నారు. ఢిల్లీలో ఆయన హరి కిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ బేబీ, పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ఆర్. అరుణ్ కుమార్‌లతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతిగా పోటీ చేస్తున్న తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. సీపీఐ(ఎం) నేతలు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) నేతలు తనకు మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి రక్షణపై అవగాహన.



విద్యార్థులతో లయన్స్ క్లబ్ సభ్యులు.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 28 మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూలు కులాల బాలికల వసతి గృహంలో నేషనల్ ఐ డొనేషన్ ఫోర్ట్నైట్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాస్ రావు విద్యార్థులకు కంటి రక్షణ కోసం పలు సూచనలతో అవగాహన కల్పించారు. సెల్ఫోన్ల అధిక వాడకం, ముఖ్యంగా చిన్న పిల్లలకు సెల్ఫోన్లు ఇవ్వడం కంటి చూపుకు హానికరం అని, దీనిపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చూపిస్తామని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. లయన్స్ క్లబ్ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ నీ పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ ఆగస్టు 28 మెట్ పల్లి మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గారి కుమారుడు పెద్దాపూర్ లోని కెనాల్ లో పడి గల్లంతు అవ్వగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లురి లక్ష్మణ్ . మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి మరియు కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కలిసి పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సభ్యులు

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాలికి గాయం.



ఎమ్మెల్యే ను పరామర్శిన జగిత్యాల ప్రజలు

జగిత్యాల అమృత్ తెలంగాణ ఆగస్టు 28 జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఎడమ కాలుకు హెయిర్ లైన్ ఫ్యాక్చర్ కావడంతో, ఆయన జగిత్యాలలోని హౌసింగ్ బోర్డ్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో, జగిత్యాల పట్టణ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసి పరామర్శించారు. త్వరగా కోరుకోవాలి ఆశాభావం వ్యక్తం చేశారు

# అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి....



అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా తానూర్ ఆగస్టు 28 అమృత్ తెలంగాణ తానూర్, మండలం లోని కోలూరు గ్రామనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కాశీరాం కాక ఆరోగ్యం బాగా లేని విషయం తెలుసుకొని గురువారం రోజు వెళ్లి వారిని పరామర్శించిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ.విట్టల్ రెడ్డి. ఆయన వెంట మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోతా రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ధర్మేందర్,ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ శంకర్,మౌలాకాన్, పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు మెట్ పల్లి ప్రజలకు పోలీసు శాఖ సూచన



మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్

మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 28 మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్ పల్లి పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని, తడి చేతులతో విద్యుత్ వస్తువులను ముట్టుకోవద్దని సూచించారు. చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని,బయటకు వెళ్లనివొద్దు అని,కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్లలో నివసించేవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ చేయాలని లేదా పోలీసులకు సమాచారం అందించాలని మేము అందుబాటులో ఉంటామని పట్టణ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

# ధర్మపురి గోదావరిని సందర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ఎస్పి:అశోక్ కుమార్, కలెక్టర్ :సత్య ప్రసాద్



ధర్మపురి అమృత్ తెలంగాణ ఆగస్టు 28 ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదిలోకి వరద ఉధృతి పెరిగింది. ఈ నేపథ్యంలో, జగిత్యాల జిల్లా ధర్మపురిలో గోదావరి నదిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తీర ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందవద్దని, తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, అధికారులు, పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని అత్యవసర సమయంలో అధికారులకు సమాచారం ఇవ్వాలని,అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటారని,మంత్రి భరోసా ఇచ్చారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ముధోల్ ఇంచార్జ్ బోస్లే నారాయణ్ రావు పటేల్,



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్,

నిర్మల్ జిల్లా బైంసా ఆగస్టు 28 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా , పరిస్థితిని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఏమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పటేల్, ఆందోళన వ్యక్తం చేస్తూ ఎప్పటికప్పుడులి ముధోల్ నియోజకవర్గం లోని కురుస్తున్న భారీ వర్షాల యొక్క తీవ్రతకు ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండే విధంగా అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో నిర్మల్ జిల్లా లోని మన ముధోల్ నియోజకవర్గం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మన ముధోల్ నియోజకవర్గం అధికారులకు సూచించరు. ఎలాంటి విపత్కర పరిస్థితులొచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలను, అధికారులను సర్వసన్నద్ధంగా ఉండాలని, వెంటవెంటనే అవసరమైన సహాయక చర్యలను చేపట్టాలని సూచించారు

# కడెం కెనాల్ లో పడి వ్యక్తి మృ

జన్నారం :అమృత్ తెలంగాణ: ప్రమాదవశాత్తు కడెం కెనాల్ డిస్ట్రిబ్యూటరీ 12 లో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన జన్నారం మండలంలోని మర్రిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం, మర్రిగూడ గ్రామానికి చెందిన బాదావత్ గంగాధర్ ( 25) వ్యక్తి పనుల నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి రాకపోగా గురువారం ఉదయం 8 గంటల సమయంలో కడెం కాల్వ 12వ డిస్ట్రిబ్యూటర్ పిల్ల కాలువలో మృతి చెంది ఉండాడని తెలిపారు. మృతుడు ఈనెల 27న పని నుంచి ఇంటికి వచ్చే సమయంలో కురుస్తున్న అధిక వర్షాలకు కాలుజారి కాలువలో పడడంతో మృతి చెందినట్లు గుర్తించడం జరిగిందన్నారు. మృతునికి భార్య మంజుల ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# పెద్దాపూర్ కెనాల్ లో ట్రాక్టర్ బోల్తా. మాజీ జడ్పీటీసీ కుమారుడు గల్లంతు





ప్రమాదం లో తప్పి పోయిన శ్రీకర్ ను గాలింపు చర్యలు చేస్తున్న అధికారులు

కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ ఆగస్టు 28 కోరుట్ల మండలం పెద్దాపూర్ గ్రామంలో వినాయకుడిని తీసుకువస్తుండగా ట్రాక్టర్ కెనాల్లో పడి నలుగురు గల్లంతు అయ్యారు.అదే గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు శ్రీకర్ గల్లంతుఅయ్యాడు.అధికారులుఘటనాస్థలానికి చేరుకునీగాలింపుచర్యలు కొనసాగించారు.వరద ఉద్రిక్తత ఎక్కువ ఉన్నందున గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నవి. ఇంకా మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# గోదావరిని సందర్శించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.

## అభిమానంతో చిన్నారులు ఫొటోలు,

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 28 మండలం లోని ఎర్దండి గోదావరిని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు, భారీవర్షాల కారణంగా ఎస్సారెస్పీ వరద ఉధృతి పెరగడంతో 25 గేట్లు ఎత్తి గోదావరిలోకి నీటిని వదిలారు, వరద పెరగడంతో ఎర్దండి గ్రామంలో గోదావరి నదిని ఎమ్మెల్యే, మండల తాసిల్దార్ వరప్రసాద్ సందర్శించారు సంజయన్న పై అభిమానంతో అటువైపు వెళుతున్న చిన్నారులు సంజయ్ అన్న అంటూ దగ్గరికి వచ్చి ఫోటోలు దిగారు వారితో కాసేపు ఎమ్మెల్యే ముచ్చటించి వారి చదువు వివరాలు తెలుసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఉండాలని మంచిగా చదువుకోవాలని సూచించారు,గోదావరి ఉధృతి ఎక్కువ ఉన్నది గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపరులు జాగ్రత్త వహించాలని, వర్షాలు అధికంగా



చిన్నారులతో ఎమ్మెల్యే సంజయ్

కురుస్తున్నాయి కావున పాత ఇండ్లలో ఉండరాదని,ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన ఒక్క ఫోన్ చేసిన మీ అందుబాటులో ఉంటానని ధైర్యం చెప్పారు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ బట్టు రాజశేఖర్, వినోద్ ఎడపల్లి వెంకటస్వామి,బండి విజయ్ లక్పతి రెడ్డి చిన్నారులు,బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫకీర్ కొండాపూర్ కు రాకపోకలు బంద్..

## త్వరగా పనులు పూర్తి చేయాలీ ఎమ్మెల్యే: కల్వకుంట్ల సంజయ్

ఇబ్రహీంపట్నం అమృత తెలంగాణ ఆగస్టు 28 మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామానికి రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి అధిక వర్షాల కారణంగా పకీరు కొండాపూర్ గ్రామానికి దగ్గరలో ఉన్న వాగు పొంగిపొరడంతో గ్రామవాసులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఈరోజు అట్టివాగును సందర్శించి గత రెండు సంవత్సరాల క్రితం కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు నిర్మించినటువంటి పిల్లర్లు ఈ ప్రభుత్వంలో ఒక ఇటుక పెట్టలేదని,ఫకీర్ కొండాపూర్ ప్రజలు మరియు ఇట్టి మార్గాన వెళ్లేటటువంటి ఇతర గ్రామవాసులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యవసాయం చేసుకునే



పకీర్ కొండాపూర్ వాగును సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్

రైతులు వారి పొలాలకు వెళ్లలేకపోతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్కు వెళ్లలేని దుస్థితి ఏర్పడ్డదని, ప్రభుత్వం దృష్టికి చాలాసార్లు తీసుకెళ్లినప్పటికీ కనీస పనులు కూడా చేయడం లేదని, పిల్లర్స్ పూర్తయ్యాయని స్లాబ్ ఏస్తే అయిపోతుందని కనీసం మళ్ళీ వచ్చే వర్షాకాలానికైనా దయచేసి ఇట్టి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే తో అధికారులు, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..... మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్....





అధికారులను అప్రమత్తం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావు పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ ఆగస్టు 28 అమృత తెలంగాణ ముధోల్ నియోజకవర్గం పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్, తానూర్ మండలంలోని తొండాల, జరి బోల్సా, బెల్తరోడా, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి గ్రామస్తులకు ధైర్యం చెబుతూ అధికార యంత్రాంగం పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు జరీ గ్రామం వాగు వద్ద తానూర్ మండల తాసిల్దార్ మరియు ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు

# వడ్తల్ వాగును పరిశీలించిన తహసిల్దార్

ముధోల్ : అమృత్ తెలంగాణ: ముధోల్ మండలంలోని వడ్తల్ వాగు పొంగి ప్రవహించడంతో లో లెవెల్ వంతెన పై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది . దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఏ విషయం తెలుసుకున్న తహసిల్దార్ శ్రీలత వడ్తల్ వాగును గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. పలు వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముధోల్ నుండి అబ్దుల్లాపూర్ వయా లోకేశ్వరం వెళ్లే వాహనదారులు ఈ రోడ్డు కుండా ప్రయాణించవద్దని తహశీల్దార్ సూచించారు. ఇతర రోడ్డు మార్గాలను ఎంచుకోవాలని కోరారు.అలాగే వర్షంతో మండలంలోని బోరిగాం గ్రామంలో తడిసిన, కూలిన ఇండ్లను తహశీల్దార్ పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వచ్చే ఆర్థిక సాయాన్ని అందజేస్తామన్నారు.

# కుబీర్ శ్రీ విఠలేశ్వర మందిరంలో దర్శనమిస్తున్న కర్ర వినాయకుడు...

## అంగరంగ వైభవంగా ప్రతిష్టపన కార్యక్రమం.... పెద్ద ఎత్తున పాల్గొన్నా భక్తులు....



ఈ సం.కుబీర్ గ్రామంలోని బట్టిగల్లి శ్రీ బాల గణేష్ మండలి బాలలకు విగ్రహాన్ని విరాళంగా అందించిన డాక్టర్ సాప పండరి,కుటుంబ సభ్యులు

నిర్మల్ జిల్లా కుబీర్ ఆగస్టు 27 అమృత్ తెలంగాణ కుబీర్, గ్రామంలోని ప్రాచీన ఆలయం శ్రీ విఠలేశ్వర మందిరం నందు ఆనవాయితీగా వస్తున్న విధంగా ఈ రోజు భాద్రపద శుక్లపక్ష చతుర్థి పురస్కరించుకొని ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ పెంటాజి, గురుస్వామి, కమిటీ సభ్యులు కర్ర వినాయకున్ని సాయి ప్రసాద్ జ్యోషి మహారాజ్,జంగం మధుకర్ మహారాజ్, ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణల మధ్య, భాజా భజంతుల మధ్య ఉదయం 10:30 గం.కు గ్రామంలో మొట్టమొదటి వినాయకున్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోయిడి విట్టల్,వడ్నం జ్యోతి నాగేశ్వర్,మాజీ సర్పంచ్ మీరా విజయ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ గోనేకర్ కళ్యాణ్, ఎస్. జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి. రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి, నాయకులు ప్యాట లక్ష్మణ్,కందూర్ బడ సాయినాథ్, కందూర్ సంతోష్ గంగాధర్ పటేల్, ఎన్నిల అనిల్, ఏశాల దత్తాత్రి, చిమ్మని అరవింద్, పుప్పాల లింగం, బోయిడి రాజేశ్వర్,ఉప్పు దత్తాత్రి, పోగుల లింగన్న,పుప్పాల పిరాజి,మంగలి సాయినాథ్, గ్రామస్తులు గోనేకర్ అడేళ్లు భజన బృందం, రెడ్డిశెట్టి బాలాజీ సెట్, సంతోష్ సెట్, సాయినాథ్ సెట్,శంకర్ సెట్, ప్రసాద్ సెట్, నరేష్ చారి,ధనగరి దత్తాత్రి, సిద్ధం వార్ నిరంజన్,పలువురు గ్రామస్తులు వందలాది సంఖ్యలు పాల్గొన్నారు.

# ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని రక్షిస్తాం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి లక్ష్మణ చందా మండలం మునిపెల్లి గ్రామంలో నిన్న వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకుపోయిన పశువుల కాపరిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సంఘటన ప్రదేశాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఎన్డిఆర్, ఎస్ఎస్డిఆర్ఎఫ్, గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లతో మాట్లాడి పశువుల కాపరిని సురక్షితంగా వెనక్కు తీసుకురావడానికి గల సాధ్యాసాధ్యాలను వారితో చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా వెనక్కి తీసుకొస్తామని అన్నారు. పోలీసు సిబ్బంది నిరంతరం వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ సంఘర్షణలో కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డిఓ రత్నకళ్యాణి తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్నవారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు లోతట్టు పరిసరాలకు వెళ్లరాదని, మత్స్య కారులు, పశు కాపరులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. లక్ష్మణచందా మండలంలోని మునిపల్లి గ్రామంలో వాగు అవతలి వైపు చిక్కుకుపోయిన శంకర్ అనే పశువుల కాపరిని ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో సురక్షితంగా రక్షించగలిగామని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలంతా సురక్షితంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకున్న పశువుల కాపరి శంకర్‌ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.





మీడియాతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం మునిపల్లి గ్రామంలో వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకున్న పశువుల కాపరి శంకర్‌ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. వరద నీటి ప్రవాహం తీవ్రంగా ఉన్నా, ప్రత్యేక ప్రణాళికతో రెండు బోట్ల సాయంతో బృందాలు అక్కడికి చేరుకొని శంకర్‌ను కాపాడాయని చెప్పారు. అంతకుముందు అధికారులు డ్రోన్ ద్వారా ఆహార పదార్థాలు, సెల్‌ఫోన్‌ను పంపించి, అతనితో నిరంతరం సంప్రదింపులు కొనసాగించారని కలెక్టర్ వివరించారు. ఈ ఆపరేషన్‌లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానికులు సమన్వయంతో కృషి చేయగా, వారందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. భారీ వరద ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఫోర్జరీ పత్రాలతో ఓటు హక్కును మార్పిడి చేసిన 4 గురు వ్యక్తుల అరెస్టు

## ఫోర్జరీకి సహకరించిన ఆర్ఐ రిమాండ్. ఇచ్చోడ సిఐ బండారి రాజు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తేదీ 25/8/2025 రోజున ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కధం వనిత ,కదం సుభాష్, భార్యాభర్తలు r/o అడగం బి గ్రామం నుండి వారి ప్రమేయం లేకుండా వారి యొక్క ఓట్లు ఇచ్చోడా గ్రామానికి బదిలీ అయ్యాయి అని మండల తహసిల్దార్ సత్యనారాయణరావు దరఖాస్తు మేరకు ఇచ్చోడా పోలీస్ స్టేషన్లో ఫోర్జరీ సెక్షన్ కింద కేసు నమోదు చేయబడింది.

అయితే విచారణ భాగంగా తేది: 27/08/2025 రోజున నిందితులను పట్టుకొని విచారించగా వారు కదం విశాల్, సిందే అచ్యుత్, కదం ధనరాజ్ నకిలీ రెసిడెన్షియల్ సర్టిఫికెట్ తయారుచేసి ఎలక్ట్రోరల్ పోర్టల్ లో FORM -8 లో అప్లయ్ చేసి రెవెన్యూ అధికారుల సహాయంతో ఓటు హక్కు అడగాం - బి గ్రామం నుండి ఇచ్చోడ గ్రామం కు మార్చడం జరిగింది. ఇందుకు సహకరించిన RI ఇచ్చోడ హుస్సేన్ ను కూడా నిందితుడుగా చేర్చడం జరిగింది. ప్రాథమిక విచారణ అనంతరం కదం విశాల్, సిందే అచ్యుత్, కదం ధనరాజ్, హుస్సేన్ లను రిమాండ్ కు తరలించడం జరిగినది. ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నది విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలపడం జరుగుతున్నాయి అని ఇచ్చోడ సీఐ బి రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# కంటి ఆస్పత్రిలో పండ్ల పంపిణీ



ముధోల్ :అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జన్మదిన సందర్భంగా గురువారం రోగులకు బిజేపి పార్టీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. స్థానిక కంటి దవాఖానాలో పండ్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు .ఎమ్మెల్యే ముధోల్ అభివృద్ధికి నిరంతరం కృషిచేయటం అభినందనీయం ని అన్నారు .ముధోల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటం లో ఎమ్మెల్యే కృషి మరవలేనిదన్నారు.మరో మూడు సంవత్సరాలో ముధోల్ మరింత అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్ని పర్యవేక్షిస్తున్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి..

## అధికారులకు సూచనలు ఇస్తూ ఎప్పటికప్పుడు నియోజకవర్గంలో పరిస్థితులను చరవాణి ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, సమాచారం..



వర్షాన్ని లెక్కచేయకుండా బాధితులను ఉదారుస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి





దెబ్బతిన్న సోయపంట







నర్సాపూర్ జి మండలంలోని అంజని తండాలో భారీ వర్షానికి పత్తి సోయా పంటలు ధ్వంసం

వర్షానికి దెబ్బతిన్న కుస్లి రోడ్డు





నిర్మల్ జిల్లా తానూర్ ఆగస్టు 28 అమృత్ తెలంగాణ తానూర్ మండలంలోని జరీ,బి గ్రామం యొక్క వంతెన పైనుండి వరద నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది ఈ విషయాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,కులి తెలపడం జరిగింది. వారు జరీ,బి బ్రిడ్జి నూతన నిర్మాణం కోసం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు లెటర్ రాయడం జరిగింది అని తెలిపారులి బ్రిడ్జి విషయంలో గత కొన్ని రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ను కలవడం జరిగిందని .అని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. మాజీ ఆయన వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి, రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, కుబీర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాథోడ్ అరుణ్ కుమార్, మౌలఖాన్, %టూవీజ% డైరెక్టర్ దేవిధస్ ఆసం మాధవ్,గుర్ల మాధవ్ గైక్వాడ్ బాబు, గైక్వాడ్ లక్ష్మణ్, గంగా, గైక్వాడ్ సురేష్ షేక్ అమీర్, షేక్ రఫీక్, గైక్వాడ్ సాయినాథ్ ఝరి, తది తరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా గురువారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయ చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సమీక్షలో వ్యవసాయం, ఉద్యానవన పంట నష్టాల గణన, ఆయిల్ పామ్ సాగు, యూరియా సరఫరా , పర్యవేక్షణ వంటి ముఖ్య అంశాలపై చర్చ జరిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు (AEOలు), జిల్లా వ్యవసాయ శాఖాధికారులు ఫ్యాక్స్, హార్టికల్చర్, డీఎం మార్క్ ఫెడ్ అధికారులు , ఐ2లు పాల్గొన్నారు. పంట నష్టాల గణన ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు సమర్థవంతమైన మద్దతు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా సర్వే ప్రక్రియ పై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎన్ని ఎకరాలు సర్వే చేశారు, ఇంకా ఎన్ని ఎకరాలు సర్వే చేయాలి, ఫార్మాట్, ఎక్స్ ఎల్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. సర్వే పూర్తి కానీ మండలాల్లో వేగవంతం చేసి త్వరగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పూర్తి అయిన మండలాల AEO లను పూర్తి కాని మండలాల గ్రామాలకు పంపించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆన్నారు. ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహానికి రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆయన ఆవశ్యకంగా అభిప్రాయపడ్డారు. ఆయిల్ ఫాం సాగు లక్ష్యాలను సాధించాలని, మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలనీ ఆదేశించారు యూరియా , ఇతర ఎరువుల సరఫరా పై పర్యవేక్షణ కఠినంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే నాలుగు వారాలపాటు అత్యంత జాగ్రత్తలు పాటిస్తూ యూరియా పై ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పిస్తూ దాని లాభాల గురించి వివరించాలని ఆన్నారు. MRP కంటే ఎక్కువ ధరలకు ఎవరైనా అమ్మినట్లు ఫిర్యాదుల వస్తే AEO ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆగస్టులో నిర్వహించిన మాదిరిగానే సెప్టెంబర్ లో కూడా యూరియా స్టాక్ వివరాలు, epaas యంత్రాలు, , ప్రతీ రోజూ ఓపినింగ్ బ్యాలెన్స్, యూరియా స్టాక్ వివరాలను 23 ఫ్యాక్స్ కేంద్రాలలో బోర్డులు ఏర్పాటు చేసి డిస్ప్లే చేయాలనీ ఆదేశించారు బిల్ బుక్ మెయింటేన్ చేయాలనీ, సిట్టింగ్ అధికారులు అందుబాటులో ఉండాలని, ఆయిల్ ఫాం నెలవారీ లక్ష్యాలను సాధించాలని ఆన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు తగిన మార్గదర్శకాలను జారీ చేశారు. డి ఏ ఓ శ్రీధర్ స్వామి డి సి ఓ మోహన్, డిహెచ్ఓలు ఏవో లు AEO తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ స్పష్టం చేశారు.





ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హరి కిరణ్ తో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గురువారం రాత్రి ఆయన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా పట్టణంలోని బోయవాడలో పర్యటించి, వర్షపు నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలతో మాట్లాడారు. ఇండ్లలోకి నీరు చేరిన కుటుంబాలకు తక్షణ సహాయం అందజేస్తామని, వరద నీటిలో బియ్యం నానిపోవడంతో వారికి బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్‌పేట్, శాంతినగర్ సమీపంలో దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన ప్రత్యేక అధికారి, భవిష్యత్తులో వరద సమస్యలు రాకుండా శాశ్వత చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అంతకుముందు అటవీ శాఖ అతిథి గృహంలో ప్రత్యేక అధికారి హరికిరణ్‌కు కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లాలో వర్షపాతం వివరాలు, వరద పరిస్థితులు, నష్ట నివారణకు తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ ప్రత్యేక అధికారికి వివరించారు.

# విఘ్నాలను తొలగించే వినాయకుని తొలి పూజ : ఎమ్మెల్యే పాయల్ శంకర్





**అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్**

హిందువులు చేపట్టి ఏ పనిలోనైన విఘ్నాలను తొలగించే వినాయకునికి తొలి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆదిలాబాద్ లోని వినాయక్ చౌక్ లో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ప్రతిష్ఠించిన వినాయకునికి ఎమ్మెల్యే తొలి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల నిర్వహణలో హైదరాబాద్ తర్వాత అంతటి గొప్ప చరిత్ర ఆదిలాబాద్ ఉందని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకై ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రజలందరినీ చల్లంగా చూసి వారి విఘ్నాలను తొలగించాలని ఆ వినాయకుని వేడుకున్నారు....అలాగే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు బొంపల్లి హన్మాండ్లు తో పాటు పలువురు సభ్యులు, బీజేపీ నాయకులు. పాల్గొన్నారు.

# సీఐ ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఉమ్మడి జైనథ్ మండలం సీఐ సాయినాథ్ ను ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. డొలారా జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సీఐ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం ఆస్పత్రికి వెళ్లి సీఐ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సీఐతో పాటు గాయపడ్డ డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు

# బిద్రెల్లి వాగు ఉధృతంతో నిలిచిపోయిన రాకపోకలు



ముధోల్: అమృత్ తెలంగాణ: బాసర మండలంలోని బిద్రెల్లి వాగు గురువారం భారీ వర్షంతో ఉధృతంగా ప్రవహించడంతో నిజామాబాద్ ,భైంసాకు రాకపోకలు గురువారం నిలిచిపోయాయి. బుధవారం రాత్రి నుండి గురువారం మధ్యాహ్నం వరకు భారీ వర్షం కురియటంతో బిద్రెల్లి వాగు ఉధృతంగా ప్రవహించడంతో బాసర, భైంసా ,రహదారిపై ఉన్న బ్రిడ్జి పై నుండి వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో నిజామాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలు బిద్రెల్లి గ్రామంలో ఆగిపోయాయి. భైంసా వైపు నుండి వచ్చే వాహనాలు బ్రిడ్జి ఇవతల వైపు ఆగిపోయాయి. దీంతో రోడ్డు ఇరువైపులా వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. ప్రయాణికులు, వానదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కూమార్, ముధోల్ సిఐ మల్లేష్ పరిశీలించారు. వాగు ఉధృతి తగ్గిన తర్వాతే వాహనాలను అనుమతించాలని పోలిసులకు సూచించారు.భైంసా వైపు నుంచే వచ్చే వాహనాలను సిఐ మల్లేష్, పోలిసులు నిలిపివేయించారు. వాహనాలు వెళ్లకుండా పోలీసులు భారీ గేట్లను ఏర్పాటు చేశారు. నిజామాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలను బాసర ఎస్ఐ శ్రీనివాస్, పోలిసులు వాహనాలను బిద్రెల్లి వద్ద ఆపివేశారు. వాగు ఉధృతి తగిన తర్వాతనే వెళ్లాలని పోలిసులు సూచించారు. అత్యవసర ఉంటే ఇతర మార్గాలను ఎంచుకోవాలని పోలిసులు పేర్కొంటున్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**రోడ్డు తెగిపోవడంతో రాకపోకలు జరగకుండా పోలీస్ సిబ్బంది ద్వారా పర్యవేక్షణ.**
**అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచన.**
**హరి ఓం కాలనీ ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచన.**
**రోడ్డు, విద్యుత్ సౌకర్యం కై సంబంధిత అధికారులకు సమాచారం**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు దృష్టే ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు గల హరి ఓం నగర్ ప్రాంతానికి వెళ్లే రోడ్డు తెగిపోవడంతో సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. రోడ్డు కల్వర్టుల పైనుండి ప్రవహించే సందర్భంలో వాటిని దాటకుండా ఉండాలని, వేరే మార్గాలను ఉపయోగించి పట్టణానికి చేరుకోవాలని సూచించారు. ప్రజలు దాటకుండా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. వరద ఉధృతి పూర్తి అయ్యేంతవరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మావల సీఐ కర్ర స్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది



బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది




గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com